పత్రికాప్రకటన                                   కాకినాడ, సెప్టెంబర్ 17, 2018.

## ఒకే సమస్యపై పలు మార్లు మీకోసం ప్రజావాణికి రాకుండా చూడాలి.

మీకోసం ప్రజావాణిలో వచ్చే అర్జీదారులు ఒకే సమస్య పై పలు మార్లు రాకుండా ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా వివిధ శాఖల జిల్లా అధికారులకు సూచించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో జరిగిన మీకోసం ప్రజావాణిలో అర్జీదారుల నుండి వచ్చిన 312 ఫిర్యాదులను కలక్టర్ కార్తి కేయ మిశ్రా, జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఒకే సమస్య పై అర్జీదారులు పలు మార్లు జిల్లా స్థాయి వరకు రాకూడదని, జిల్లా అధికారులు సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలలో మీకోసంలో వచ్చే అర్జీలను డివిజన్, మండల స్థాయి అధికారులు వారి స్థాయిలోనే సత్వరం పరిష్కరించాలన్నారు. అలాగే జిల్లా స్థాయిలో కూడా వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలక్టర్ ఆదేశించారు. అర్జీదారులు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లాకు వస్తున్నారని గతంలో వ్రాసిన దరఖాస్తులను పరిశీలించి ఖచ్చితమైన రూల్ పొజిషన్ కోడ్ చేసి, పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మార్క్ చేసిన అర్జీలపై సమీక్ష నిర్వహించి శాఖ వారీగా , ఆఫీసర్ వారీ , పిటీషన్ వారీ అర్జీలను పరిశీలిస్తామన్నారు. మీకోసంలో పింఛన్లు, ఇళ్ళ స్థలాలు, ఉద్యోగాలు, ఇళ్ళు, భూ వివాదాలు, సర్వే, భూ సమస్యల పరిష్కారం, కుటుంబ తగాదాలు తదితర వాటి పై అర్జీలు రాగా , వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, సత్వరం పరిష్కరించాలన్నారు.

పెదపూడి మండలం పెదపూడికి చెందిన బండారు జ్యోత్స్న లలిత పుట్టుకతోనే అంధురాలని , ఇంటర్ వరకు చదివించామని గత మార్చి నెలలో విభిన్న ప్రతిభావంతులు శాఖలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేశామని , చదివించే స్థామత లేదని, ఉద్యోగం ఇవ్వాలని ఆమె తండ్రి కలక్టర్‌కు అర్జీని సమర్పించగా, దీని పై కలక్టర్ స్పందిస్తూ డిఆర్ఓను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సామర్లకోటకు చెందిన పెదిరెడ్డి వరలక్ష్మి తన కుమారుడు దుర్గాప్రసాద్ చెవిటివాడని పెద్దాపురంలో పని చేస్తూ ఫిట్స్‌వచ్చి రోడ్డు పై పడిపోగా, వండర్స్ షోరూమ్‌వారు అంబులెన్స్‌తో తీసుకువచ్చి, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చేర్పించగా, మూడు రోజుల తర్వాత సమాచారం తెలిసి ఆసుపత్రివెళ్ళగా, తన కొడుకు అక్కడ లేడని, పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఎటువంటి చర్యలేదని, తనకు న్యాయం చేయాలని కలక్టర్‌కు అర్జీని సమర్పించగా, తూర్పుగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంపచోడవరంకు చెందిన కంగల శ్రీనివాస్ గిరిజన, ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షులు గిరిజనేతరులకు ఎస్‌టీలుగా కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయడం వలన ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజనేతరులకే వస్తున్నాయని కలక్టర్‌కు అర్జీను సమర్పించగా, పరిశీలించి తగు చర్యలు చేపడతామని కలక్టర్ తెలిపారు. రామచంద్రపురంకు చెందిన ఎస్‌సి కులానికి చెందిన కోటి చినరాజులు 22 సంవత్సరాల క్రితం శిరో ముంధనం చేశారని, సదరు కేసు ఇప్పటికీ పరిష్కారంకానందున ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం ఇవ్వాలని, ఎస్‌సిగా కుల ధృవీకరణ పత్రం మంజూరు జాప్యం జరుగుతుందని, కలక్టర్‌కు అర్జీని సమర్పించగా, పరిశీలించి, తగు చర్యలు చేపడామని కలక్టర్ తెలిపారు. సామర్లకోట మండలం ఉండూరు గ్రామానికి చెందిన శెట్టి వీరభద్రరావు మణికంఠా ఇంజనీరింగ్ వర్క్‌షాపు ద్వారా పరిసరాలు కలుషితం చేస్తున్నారని మీకోసంలో దరఖాస్తు చేయగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు పరిశీలించి కాలుష్యం వెలువడుతుందని కంపెనీ వారికి చెప్పారని, ఇప్పటి వరకు ఆ కంపెనీ తొలగించలేదని కలక్టర్‌కు తెలుపగా, సామర్లకోట .తహశిల్దార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిశీలించి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. తుని మండలానికి చెందిన వ్యక్తి ఇరిగేషన్ శాఖలో పని చేస్తూ రిటైర్ అయ్యానని, జిపిఎఫ్ తప్పా మిగిలిన బెనిఫిట్స్ ఏమీ రాలేదని కలక్టర్‌కు తెలుపగా, ఇరిగేషన్ ఎస్ఇని అతనికి చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించుటకు చర్యలు చేపట్టాలన్నారు. పాత గన్నవరం మండలం కె.ఏనుగుపల్లి గ్రామానికి చెందిన కౌజు సరోజిని తన తండ్రి 50 సెంట్ల భూమిని 2003లో కొని అనుభవించి, ఈ మధ్యనే చని పోయారని, ఆ భూమి తన బంధువులు ఆక్రమించారని, తన పేరున పట్టా ఇవ్వాలని కోరగా, సంబంధిత తహశిల్దార్‌ను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. మీకోసం కార్యక్రమానికి డివిజన్, మండల స్థాయిలో సబ్‌కలక్టర్‌లు, ఆర్‌డిఓలు, తహశిల్దార్లు , ఎంపిడిఓలు 9.30 గంటలకే హాజరై ప్రజల నుండి వచ్చిన అర్జీలు, ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మండల అధికారులు ఎన్ని సార్లు హెచ్చరించినా నిర్ణీత సమయానికి మీకోసం కార్యక్రమానికి హాజరు కానందున జాయింట్ కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో హాజరు కాని తహశిల్దార్‌ల వివరాలు వెంటనే సేకరించి తెలియజేయాలని డిఆర్‌ఓను ఆయన ఆదేశించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వారి సమస్యల పరిష్కారానికి మీకోసం కు హాజరయ్యినప్పటికీ సంబంధిత అధికారులు సమయపాలన పాటించకపోవడం పట్ల జేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. తొండంగి తహశిల్దార్ 10.30 గంటలు దాటినప్పటికీ మీకోసంకు హాజరు కాలేదని, ఇకపై ఇటువంటి జాప్యం జరిగితే కఠిన చర్యలు చేపడతామని జేసి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్ఎవిఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )